
తెలుగు దినపత్రిక
ప్రభాత
jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 01
సంచిక : 172
పేజీలు : 5
వెల : 4
మల్కాజిగిరి
మంగళవారం, 23-01-2024

జయభేరి దినపత్రిక,
జయభేరి ఛానల్ లో
నిఖార్సైన
జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
email: jayabherinews@
gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889
TV
JB
జయభేరి



# అయోధ్యలో కొలువుదీరిన రామ్లల్లా

## మధ్యాహ్నం 12.29 నిమిషాలకు ముఖ్య ప్రాణ ప్రతిష్ట చేసిన మోదీ

## రామ నామంతో మారుమోగిన ఆలయ పరిసరాలు

## జైజైరాం రాజారాం.. అంటూ తన్మయత్వంలో తేలిపోయిన రామభక్తులు

జయభేరి, అయోధ్య జనవరి 22

కౌసల్య రాముడు.. అయోధ్యలో కొలువుదీరాడు. బాలరాముడి విగ్రహాన్ని కొత్తగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్టించారు. ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రాణ ప్రతిష్ట జరిగింది. భారత కాలమానం ప్రకారం సరిగ్గా మధ్యాహ్నం 12.29 నిమిషాలకు ముఖ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్మించారు. సుమారు 84 సెకన్ల పాటు అసలు క్రతువును నిర్వహించారు. కీలకమైన ఈ 84 సెకన్ల సమయంలోనే రాముడి మూర్తికి ప్రాణ ప్రతిష్ట చేశారు. రాముడి విగ్రహం కండ్లకు ఉన్న వస్త్రాన్ని ప్రధాని తొలగించారు. ఆ తర్వాత పుష్పాలతో రామున్ని పూజించారు. ప్రాణ ప్రతిష్ట సమయంలో 50 శంఖాలు ఊదారు. రామ నామంతో ఆలయ పరిసరాలు మారుమోగాయి. జైజైరాం రాజారాం.. జైజైరాం రాజారాం.. అంటూ రామభక్తులు తన్మయత్వంలో తేలిపోయారు. గర్భగుడి పూజలు ప్రధాని మోదీతో పాటు ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ పాల్గొన్నారు.శ్రీ రామ జన్మభూమి రామమందిరంలో ఇవాళ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఉదయం రామ్ లల్లాను మంత్రోచ్ఛరణతో నిద్ర లేపారు. వైదిక మంత్రాలు మంగళా సాసనం పాడారు. ఉదయం 10 గంటల నుంచి ప్రాణప్రతిష్టకు చెందిన పూజలు ప్రారంభం అయ్యాయి. ఒకవైపు గర్భగుడిలో బాలరాముడి మూర్తికి పూజలు.. మరో వైపు యజ్ఞశాలలో హవనం సాగింది. ప్రాణ ప్రతిష్ట రత్వాత శుక్ల యజుర్వేదంకు చెందిన హోమం, పారాయణం జరగనున్నది. ఆ తర్వాత సాయంత్రం పూర్ణాహుతి ఉంటుంది. రఘుపతి రాఘవ రాజారాం.. పతీత పావన సీతారం గానం మారుమోగింది. పీతాంబర వస్త్రాల్లో బాలరాముడు మనోహరంగా దర్శనమిస్తున్నాడు.

# ఉచిత కరెంట్ హామీని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి



- ఉచిత కరెంట్ హామీని ప్రభుత్వం తక్షణమే అమలు , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉచిత కరెంట్ హామీని ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చినట్లుగా 200 యూనిట్ల కరెంట్ బిల్లులు మాఫీ చేయాలన్నారు. జనవరి నుంచి కరెంట్ బిల్లులు కట్టవొద్దని తెలంగాణ ప్రజలకు తాను సూచించగా.. తనది విధ్వంసకర మనస్తత్వం అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కామెంట్ చేశారు. దాంతో కేటీఆర్ మరోసారి ఇదే అంశంపై ట్విట్టర్లో స్పందించారు.తాము అధికారంలోకి వచ్చాక 200 యూనిట్ల వరకు అక్కాచెల్లెమ్మలు కరెంట్ బిల్లు చెల్లించనవసరం లేదని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారని కేటీఆర్ గుర్తుచేశారు. ఈ మేరకు రేవంత్, కోమటిరెడ్డి కరెంట్ మిగతా 2 లో

# 40శతాబ్దాల నెరవేరిన హిందువుల కల



- రామమందిర ప్రస్థానంలో చోటుచేసుకున్న ముఖ్యమైన ఘట్టాలు..

జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 22

శతాబ్దాల హిందువుల కల నెరవేరింది.ఎన్నో వివాదాలు, న్యాయపోరాటాల తర్వాత ఇది సాకారమైంది. ఈ నేపథ్యంలో రామమందిర ప్రస్థానంలో చోటుచేసుకున్న ముఖ్యమైన ఘట్టాలు..

1528: రాముడి జన్మస్థలమైన అయోధ్యలో ఆలయాన్ని కూల్చి మొఘల్ చక్రవర్తి బాబర్ వద్ద పనిచేసే జనరల్ మీర్ బాఖీ ఒక మసీదును నిర్మించాడనే వాదనలు ఉన్నాయి.

1853: బాబ్రీ మసీదు విషయంలో బ్రిటిష్ కాలంలో మొదటిసారిగా 1853లో హింస చెలరేగింది. 1859లో వివాద స్థలాన్ని బ్రిటిషర్లు రెండుగా విభజించి, కంచె వేశారు.

1949: బాబ్రీ మసీదు లోపల కొందరు రాముడి విగ్రహాలను ప్రతిష్ఠించారు.

1950: రాముడికి పూజలు చేసేందుకు అనుమతించాలని హిందువుల తరపున గోపాల్ సింగ్ విశారద్, మసీదులో విగ్రహాలను తొలగించాలని హసీం అన్సారీ ఫైజాబాద్ కోర్టులో పిటిషన్లు వేశారు. దీంతో ప్రభుత్వం ఆ స్థలాన్ని వివాదాస్పద ప్రాంతంగా ప్రకటించి తాళాలు వేసింది.

1980: శ్రీరామ జన్మభూమికి విముక్తి కలిగించి, ఆలయాన్ని నిర్మించాలన్న డిమాండ్తో వీహెచ్పీ నేతృత్వంలోని ఓ కమిటీ ఉద్యమం ప్రారంభించింది.

1990: రామాలయ నిర్మాణానికి మద్దతుగా బీజేపీ సీనియర్ నేత ఎల్కే అద్వానీ గుజరాత్లోని సోమ్నాథ్ నుంచి యూపీలోని అయోధ్య వరకు రథయాత్ర చేపట్టారు.

1992: డిసెంబర్ 6న వేలాది మంది కర సేవకులు, వీహెచ్పీ కార్యకర్తలు వివాదాస్పద నిర్మాణాన్ని కూల్చివేశారు. ఇది దేశంలో మత ఉద్రిక్తతలకు దారితీసింది.

2003: వివాదాస్పద స్థలంలో ఏఎస్ఐ సర్వే చేపట్టింది. మసీదు నిర్మాణం కింద ఒక హిందూ నిర్మాణం ఉండేదని నివేదించింది. దీన్ని ముస్లింలు వ్యతిరేకించారు.

2010: విస్తృత విచారణ చేసిన అలహాబాద్ హైకోర్టు.. ఆ భూమిని మూడు భాగాలుగా చేసి, రామ్లల్లా, ఇస్లామిక్ వక్ఫ్ బోర్డ్, నిర్మోహి అఖారాలకు కేటాయించింది.

2011: మూడు పక్షాలు సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో.. హైకోర్టు తీర్పుపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది.

2019: సుప్రీంకోర్టు ఈ కేసును మధ్యవర్తిత్వం కోసం సిఫారసు చేసింది. మధ్యవర్తితంలో ఏకాభిప్రాయం రాకపోవడంతో రాజ్యాంగ ధర్మాసనానికి బదిలీ. రోజువారీ విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. 2019, ఆగస్టు 16న తీర్పు రిజర్వ్ చేసింది.

2019, నవంబర్ 9: సుప్రీంకోర్టు రామ్లల్లాకు అనుకూలంగా తీర్పునిస్తూ వివాదాస్పద 2.77 ఎకరాల భూమిని కేంద్రం ఏర్పాటు చేసిన ట్రస్టుకు అప్పగించింది. మసీదు నిర్మాణానికి మరోచోట 5 ఎకరాలు కేటాయించాలని ఆదేశించింది.

2020: రామ్లల్లా విగ్రహాన్ని టెంట్ నుంచి తాత్కాలిక ఆలయానికి తరలింపు. 2020, ఆగస్టు 5న రామాలయ నిర్మాణానికి ప్రధాని మోదీ శంకుస్థాపన.

2024, జనవరి 22: దాదాపు నాలుగేండ్లపాటు సాగిన నిర్మాణం తర్వాత.. దేశంలోని హిందువులు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న బాలరాముడి ప్రాణప్రతిష్ఠ జనవరి 22న జరగబోతున్నది.



# ఉగాది నుంచి నంది అవార్డులు

జయభేరి, హైదరాబాద్, జనవరి 22:

నంది అవార్డులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా కళాకారులకు ప్రతి ఏటా ఇచ్చే నంది అవార్డులపై కేబినెట్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. సెక్రటేరియట్ లో రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డితో కలిసి అధికారులతో సమీక్ష నిర్వహించారు. చిన్న నిర్మాతలు నిర్మిస్తున్న సినిమాల విడుదలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. నంది అవార్డుల ప్రదానోత్సవంపై త్వరలోనే మంత్రివర్గంలో చర్చించిన తర్వాత నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రీజినల్ రింగ్రోడ్డు అలైన్ మెంట్ ఇష్టమొచ్చినట్లు చేయకుండా... పారదర్శకంగా చేపట్టాలని భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. ఫిలింనగర్ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలన్న ఆయన... సినిమా రంగం అభివృద్ధి కోసం కేటాయించిన భూములను కాపాడాలని అధికారులను ఆదేశించారు. చిత్రపురిమిగతా 2 లో

# మరో 10 రోజులు చలి



జయభేరి, హైదరాబాద్, జనవరి 22:

నిన్నటి దక్షిణ అంతర్గత కర్నాటక నుండి ఉత్తర అంతర్గత కర్నాటక, మరఠ్వాడా మీదుగా తూర్పు విధర్భ వరకు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న తూర్పు గాలులలోని ద్రోణి ఈరోజు అదే ప్రాంతంలో కొనసాగుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. ఈ రోజు కింది స్థాయిలోని గాలులు ఆగ్నేయం, దక్షిణ దిశల నుంచి తెలంగాణ రాష్ట్రం వైపుకి వీస్తున్నాయని అధికారులు తెలిపారు. దీని కారణంగా ఈ రోజు, రేపు తెలంగాణ రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఈరోజు, రేపు కొన్ని జిల్లాలలో అక్కడక్కడ ఉదయం సమయంలో పొగమంచు ఏర్పడే అవకాశం ఉంది. తెలంగాణలో ఆదిలాబాద్, కుమ్రం భీం, ఆసిఫాబాద్, నిర్మల్, మంచిర్యాల, జనగామ, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్ గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో పొగమంచు అధికంగా ఉండనుంది. తెలంగాణలోని ఏ జిల్లాల్లోనూ నేడు ఎల్లో అలర్ట్ జారీ చేయలేదు.హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘాలు పట్టి మిగతా 2 లో

## ఆరు గ్యారెంటీల అమలు కోసం జీవోలు వెంటనే విడుదల చేయాలి

2

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## తక్షణమే అమలు చేయాలి

బిల్లులపై మాట్లాడిన వీడియోలను రీషేర్ చేశారు. కరెంట్ బిల్లులు కట్టే బాధ్యతను సోనియా గాంధీ తీసుకుంటారని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. కనుక తక్షణమే 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే కరెంట్ బిల్లులను 10 జన్పథ్ (సోనియా గాంధీ) నివాసానికి పంపించే కార్యక్రమానికి తాము శ్రీకారం చుడతామని హెచ్చరించారు.

**వీడియోలో ఏముందంటే..**

'బస్తీలలో అక్కాచెల్లెమ్మలు కరెంట్ బిల్లులతో ఇబ్బందులు పడుతున్నారు. వాళ్లు సంపాదించిన రెక్కల కష్టమంతా కరెంట్ బిల్లులకే పోతుంది. వచ్చే నెల నుంచి 200 యూనిట్ల కరెంట్ బిల్లులు సోనియమ్మ కడతారు. ఎవరూ ఈ యూనిట్లలోపు ఉన్న వారు కరెంట్ బిల్లులు కట్టొద్దని' రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లుగా కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఉంది.పేదవాళ్ల కోసం 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లులు కట్టొద్దని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సూచించారు. ఎవరినైనా బిల్లులు కట్టాలని అడిగితే తన పేరు చెప్పాలని ప్రజలతో అన్నారు. మూడో తారీఖు తాము అధికారంలోకి వచ్చాక కరెంట్ బిల్లులు ఎవరూ కట్టాల్సిన అవసరం లేదని చెప్పినట్లు వీడియోలో ఉంది. రెండున్నర దశాబ్దాలుగా పార్టీ నిలబడిందని, అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు కేవలం ఒక స్పీడ్ బ్రేకర్ మాత్రమేనని.. ఓడినా గెలిచినా బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజలపక్షమేనని KTR స్పష్టం చేశారు. జనవరి నెల కరెంటు బిల్లులను ఎవరూ కట్టవద్దని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఉచిత విద్యుత్ పథకమైన గృహజ్యోతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి ద్వారా ప్రతి ఒక్క మహిళకు రూ.2500 వెంటనే ఇవ్వాలన్నారు. హామీలను తప్పించుకునేందుకు ప్రయత్నిస్తే కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. బీఆర్ఎస్ కు బీజేపీతో ఏరోజూ పొత్తు లేదన్న కేటీఆర్.. భవిష్యత్ లోనూ ఉండదన్నారు.

## మరో 10 రోజులు చలి

ఉంటుంది. ఉదయం వేళల్లో పొగమంచు పరిస్థితులు ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 30 డిగ్రీలు, 19 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో ఆగ్నేయ దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 30.6 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 19.6 డిగ్రీలుగా నమోదైంది. 72 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. ఈ ప్రభావంతో ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో ఈశాన్య, ఆగ్నేయ దిశల్లో గాలులు వీయనున్నట్లు అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో తూర్పు, ఆగ్నేయ దిశల్లో గాలులు వీస్తున్నట్లు చెప్పారు. దక్షిణ కోస్తా ఆంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉందని వాతావరణ అధికారులు తెలిపారు. తేలికపాటి నుంచి ఓ మోస్తరు పొగమంచు ఉంటుందని చెప్పారు. ఉత్తర కోస్తాంధ్రలో రేపు వాతావరణం పొడిగా ఉండగా.. రాయలసీమలో కూడా వర్షాలేమీ పడే అవకాశం లేదని తెలిపారు. కానీ, పొగమంచు ఒకటి లేదా రెండు చోట్ల ఉండే అవకాశం ఉందని తెలిపారు. దక్షిణ కోస్తాలో కూడా పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని, తేలికపాటి నుంచి ఓ మోస్తరుగా ఉంటుందని అధికారులు అంచనా వేశారు.ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో చల్లటి వాతావరణం కొనసాగుతోంది, కానీ గత మూడు సంవత్సరాలతో పోలిస్తే చలి తీవ్రత తక్కువగానే ఉంది. విశాఖ నగరంలో ఉష్ణోగ్రతలు 29 డిగ్రీలను తాకింది. కానీ రాత్రికి 21.2 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు కొనసాగుతోంది. ఇది ఈ సమయంలో చాలా అత్యధికం. కానీ అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి జిల్లాలో మాత్రం చలి తీవ్రత కొనసాగుతున్నా, గత ఏడాది లాగా సున్నా డిగ్రీల ఉష్ణోగ్రతలు ఈసారి లేదు. కోస్తాంధ్ర ప్రాంతంలో చలి తక్కువగా ఉంది. విజయవాడ, గుంటూరు నగరాల్లో మధ్యాహ్నం వేడిగా, అర్ధరాతి చల్లటి వాతావరణం ఉండే కానీ తీవ్రమైన చలి లేదు. దక్షిణ కోస్తాంధ్ర జిల్లాల్లో కూడా చలి తీవ్రత అంతగా లేదు. తిరుపతి, నెల్లూరు నగరాల్లో చలి సాధారణం కంటే తక్కువగా ఉంది. తిరుపతిలో అత్యల్ప ఉష్ణోగ్రతలు 19 డిగ్రీలుగా నమోదయ్యింది. రాయలసీమ జిల్లాల్లో సాధారణంగా 10 డిగ్రీలకు కింద ఉష్ణోగ్రతలు పడిపోవాలి. కానీ ప్రస్తుతం మాత్రం వెచ్చగా ఉంది. కర్నూలులో 20.2 డిగ్రీలు ఉండటం అసలు చలి ఉందా లేదా, ఇది చలి కాలమేనా అని ఆశ్చర్యాన్ని గురి చేస్తోంది'' అని ఏపీ వెదర్ మ్యాన్ తెలిపారు.

## నంది అవార్డులు

కాలనీలో ప్లాట్ల కేటాయింపులో అక్రమాలు జరిగినట్టు ఆరోపణలు ఉన్నాయని, వాటిపై తగిన సమయంలో చర్యలు తీసుకుంటామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. సినిమా థియేటర్లలో తినుబండారాలను అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆన్లైన్ టికెటింగ్పై కమిటీ నివేదిక వచ్చాక నిర్ణయం తీసుకుంటామన్నారు. డ్రగ్స్, వ్యసనాల వ్యతిరేక ప్రచారంలో సినీ ప్రముఖులు పాల్గొనేలా ఒప్పించాలని సూచించారు. 202425 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ కోసం రహదారులు భవనాల శాఖ రూపొందించిన ప్రతిపాదనల పై ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాసరాజు, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ హరిత, డిప్యూటీ సీఎం సెక్రటరీ కృష్ణ భాస్కర్, ఇతర అధికారులు సమీక్షలో పాల్గొన్నారు.వచ్చే ఉగాది నుంచి నంది అవార్డులను ప్రకటిస్తామని గత నెలలో సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. గతేడాది సీనియర్ నటుడు మురళీ మోహన్ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో పాల్గొన్న ఆయన, నంది అవార్డులపై ప్రదానంపై మాట్లాడారు. తెలుగు ప్రజలంతా ఒక్కటేనన్న కోమటిరెడ్డి, ప్రాంతాలకు అతీతంగా ఉత్తమ నటులకు అవార్డులిచ్చి సత్కరిస్తామన్నారు. నంది అవార్డుల విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి, ఒప్పిస్తానని హామీ ఇచ్చారు. నటులకు అవార్డులు ఇచ్చి గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సినీ పరిశ్రమ పెద్దలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని వెల్లడించారు. కొత్త ఏడాది సినీ ప్రముఖులతో ప్రత్యేకంగా సమావేశం అవుతామని అన్నారు. నంది అవార్డుల ప్రకటనపై మురళీ మోహన్ లాంటి పెద్దల సలహాలు తీసుకుంటామన్నారు. తెలుగు సినిమా రంగంలో నంది అవార్డుకు ప్రతిష్టాత్మక అవార్డుగా పేరున్నప్పటికీ, ఐదేళ్లుగా దానిపై ఎలాంటి ఊసు లేదు. 2017లో చివరిసారి నంది అవార్డులు ఇచ్చారు. ఆ తర్వాత తెలుగు రాష్ట్రాలు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. అటు ఆంధ్రప్రదేశ్, ఇటు తెలంగాణ రాష్ట్రాలు సినీ, టీవీ, నాటక రంగాలకు అవార్డులు విషయాన్ని పక్కన పెట్టేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నంది అవార్డుల ప్రదానంపై కేబినెట్ లో చర్చిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడించారు.

## 500 ఏండ్ల తరువాత హిందువుల స్వప్నం నెరవేరవేరింది



జయభేరి, హైదరాబాద్, జనవరి 22:

అయోధ్యలో రామమందిరం ప్రారంభోత్సవం 500 ఏండ్ల తరువాత..హిందువుల స్వప్నం నెరవేరిందని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధనా కార్యదర్శి ఏ సుదర్శన్ అన్నారు. అయోధ్య రామయ్యను కనులరా చూసే భాగ్యం దక్కడం మనందరి అదృష్టమన్నారు.ఈ సందర్భంగా అయోధ్య కి తిరిగి విచ్చేస్తున్న జానకీ వల్లభుడికి ఘన స్వాగతం పలికారు. ఆత్మీయ హిందూ బంధువులందరికీ అయోధ్య శ్రీ రాములవారి ప్రాణప్రతిష్ట శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రజావాణి సమస్యల పరిష్కారంలో అశ్రద్ధ

- ప్రజలకు ఇబ్బందులు తలెత్తనివ్వకుండా చూడాలని కలెక్టర్ గౌతమ్ సూచన

జయభేరి, జనవరి 22:

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులు, ఆర్జీలను పరిష్కరించడానికి ప్రాధాన్యతనివ్వాలని ఈ విషయంలో అధికారులు వారికి వారి శాఖలకు సంబంధించిన ఆర్జీలను వెంటనే పరిష్కరించి వారి సమస్యలు అక్కడికక్కడే తీర్చాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియలతో కలిసి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్.. జిల్లాలోని ఆయా ప్రాంతాలలోని ప్రజల నుంచి వచ్చిన ఆర్జీలు, దరఖాస్తులను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజలు తమ





సమస్యలు పరిష్కారవుతాయని ఎంతో దూరం నుంచి వ్యయప్రయాసాల కోర్చి వస్తుంటారని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలు, దరఖాస్తులు, ఫిర్యాదులను వీలైతే అధికారులు వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రజల వద్ద నుంచి 77 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. దీంతో పాటు రాష్ట్ర స్థాయి నుంచి వచ్చే ప్రతి ప్రజావాణి ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వాటిని ఎక్కడ కూడా పెండింగ్లో ఉంచకుండా వెను వెంటనే పరిష్కరించాలని... ఈ విషయంలో ఏమాత్రం అశ్రద్ధ, నిర్లక్ష్యం చేయరాదని కలెక్టర్ గౌతమ్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో, జిల్లా స్థాయి అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్
- కలెక్టరేట్ సమావేశంలో అధికారులతో సమీక్ష నిర్వహించిన విజయేంద్ర రెడ్డి

జయభేరి, జనవరి 22:

రాష్ట్ర వ్యాప్తంగానిర్వహించే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా కూడా అన్ని రకాల వసతులు సమకూర్చి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి సూచించారు. ఈ విషయంలో ఇప్పటి నుంచే పరీక్ష కేంద్రాలకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన అన్నారు. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్న పరీక్షల నేపథ్యంలో ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి జిల్లాసంబంధిత శాఖల అధికారులు, సిబ్బందితో ముందస్తు ఏర్పాట్లపై జిల్లా కలెక్టరేట్ లో సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర రెడ్డి మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు థియరీ, ఎథిక్స్, ఎన్విరాన్మెంటల్ ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 28వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రాక్టికల్స్ పరీక్షలు ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రెండు, మూడు సెషన్లలో జరుగుతాయని తెలిపారు. దీనికి గాను జిల్లా వ్యాప్తంగా జనరల్, ప్రాక్టికల్స్, ఒకేషనల్ కోర్సులకు పరీక్షలు ఉంటాయని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి వివరించారు. ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లాలో ప్రథమ సంవత్సరంలో జనరల్ విభాగానికి సంబంధించి 64,788 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,1,72 మంది.. మొత్తం 65,965 మంది పరీక్షలు రాస్తారని... అలాగే ద్వితీయ సంవత్సరంలో జనరల్లో 64,183 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో 1,312 మొత్తం 65495 మంది పరీక్షలకు హాజరవుతారని తెలిపారు.





జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల్లో జనరల్ విభాగానికి సంబంధించి మొత్తం 1,28,971 మంది విద్యార్థులు, ఒకేషనల్ కోర్సులో మొత్తం 2,489 మంది మొత్తంగా 1,31,460 విద్యార్థులు విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఇంటర్మీడియట్ పరీక్షలకు గాను జిల్లా వ్యాప్తంగా 140 పరీక్ష కేంద్రాలు ఉన్నాయని... అందులో 4 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కాగా... మరో 136 ప్రైవేట్ అన్ ఎయిడెడ్ జూనియర్ కాలేజీల్లో పరీక్షలకు ఎంపిక చేసినట్లు తెలిపారు. దీనికి సంబంధించి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాల్సిందిగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.కిషన్, జిల్లా విద్యాశాఖ అధికారిణి విజయకుమారి, సంబంధిత శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ కు ఘన స్వాగతం

జయభేరి, హైదరాబాద్:

విదేశీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ కు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కు ప్రభుత్వ ప్రోటోకాల్ సలహాదారు హర్కర వేణుగోపాల్ రావ్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఘన స్వాగతం పలికారు. దావోస్ లో వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ లో పాల్గొని రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకువచ్చేందేందుకు కృషి చేసి విజయవంతం గా తన పర్యటన చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హర్కర వేణుగోపాల్ అభినందించారు.

# ఆరు గ్యారెంటీల అమలు కోసం జీవోలు వెంటనే విడుదల చేయాలి

- కరీంనగర్ కేంద్రంగానే ఉత్తర తెలంగాణ పార్లమెంటు ఎన్నికలకు కేసీఆర్ వ్యూహరచన
- మాజీ ఎంపి బోయినపల్లి వినోద్ కుమార్

జయభేరి, కరీంనగర్ :

రాదనుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకువచ్చాం, దేశంలోని 32 రాజకీయ పార్టీల దగ్గరకు తిరిగి, 28 పార్టీలను ఒప్పించి తెలంగాణ తెచ్చాం, రాజ్యాధికారం కోసం ఆనాడు టీఆర్ఎస్ పార్టీని పెట్టలేదని, నీళ్లు, నిధులు, నియామకాల కోసం టీఆర్ఎస్ పార్టీని పెట్టి 14 ఏళ్ళు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్నీ సాధించడం జరిగిందని కరీంనగర్ మాజీ పార్లమెంటు సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు.

కరీంనగర్ నియోజకవర్గ స్థాయి బీఆర్ఎస్ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశానికి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణ రావు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల కోసం కరీంనగర్ కేంద్రంగానే తెలంగాణ ఉద్యమనేత కేసీఆర్ వ్యూహరచన చేయబోతున్నారని పేర్కొన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలు..అబద్ధాల పునాదిపైన ఈ కాంగ్రెస్



ప్రభుత్వం ఏర్పాటైందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చాలనే ఉద్దేశ్యం బీఆర్ఎస్ కు లేదని...ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఆరు గ్యారెంటీల అమలు కోసం వెంటనే ప్రభుత్వం జీవోలు విడుదల చేయాలని, పార్లమెంట్ ఎన్నికల కోడ్ పేరుతో కాలయాపన చేయొద్దన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలకు సంబంధించిన దరఖాస్తులను ఆన్ లైన్ చేయడం లేదని, ₹లక్ష తో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఇప్పుడు దరఖాస్తులు ఎందుకు ఇవ్వడం లేదన్నారు.యాసంగి సీజన్ లో రైతులకు క్వింటాలు కు ₹500ల బోనస్ ఇస్తామని చెప్పారని, యాసంగి. పంట ను ఏప్రిల్, మే. మాసాల్లో విక్రయించగానే రైతులు ప్రభుత్వాన్ని బోనస్ డబ్బులు అడగడానికి సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ₹2500లు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి విధివిధానాలు ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారెంటీల అమలు కోసం జీవో వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ కార్యకర్తలు అందరూ పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. 2014 నుంచి 2019 వరకు తాను ఎంపీగా ఉన్న సమయంలో కరీంనగర్ పట్టణానికి స్మార్ట్ సిటీ కోసం ₹ వెయ్యి కోట్లు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఐదేళ్ల పదవి కాలంలో కరీంనగర్ కు బండి సంజయ్ నయాపైసా తేలేదని అన్నారు.కరీంనగర్ అభివృద్ధి కోసం ఐదు కొత్తలు తెలేని బండి సంజయ్ కి ప్రజలు ఎలా ఓట్లు వేస్తారని అన్నారు. తీగలగుట్ట పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలంటే కేంద్రం నోరుమెదపలేదని,తీగలగుట్టపల్లి గ్రామాన్ని కరీంనగర్ కార్పొరేషన్ లో కలిపితే కేంద్ర ప్రభుత్వం కేంద్ర రోడ్డు నిధుల కింద రైల్వే ఓవర్ బ్రిడ్జి మంజూరు చేశారని,తెలంగాణ లో 20 ఆర్ఓబీలు అడిగితే ఐదు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. వలవేసి కుందేళ్లను పడతారు కానీ...పులిని వలవేసి ఎలా పడతారో రేవంత్ రెడ్డి కే తెలియాలి. పదేళ్ళలో తెలంగాణ లో 24 గంటల కరెంటు, కోటి ఎకరాలకు కృష్ణ, గోదావరి నదులపై ప్రాజెక్టుల నిర్మాణం చేసి నీళ్లివ్వడం జరిగిందన్నారు. మరో వైపు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేశామన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ప్రజల తీర్పును సిరసావహిస్తామని పేర్కొన్నారు.

# ఎమ్ఎల్ఆర్ కాలనీలో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణం

**జయభేరి, మేడిపల్లి :**

బోడుప్పల్ మూడో డివిజన్లోని ఎంఎల్ఆర్ కాలనీలో సోమవారం జరిగినటువంటి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అతిథులుగా చందర్ గౌడ్ ఏర్పుల మహేష్ లు పాల్గొన్నారు. చాలా సంవత్సరాల తర్వాత నేడు బాల రాముడు విగ్రహ ప్రతిష్ట జరగడం చాలా ఆనందంగా ఉంది అని బోడుప్పల్ మూడో డివిజన్ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్ అన్నారు. అనంతరం బోడుప్పల్ కార్పొరేషన్ బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ.... దేశంలో నేడు అయోధ్యలో ఈ విధంగా బాలరాముని ప్రతిష్ట జరగడం వల్ల చాలామంది హిందువులలో ఆనందం వ్యక్తపరుస్తున్నారని అన్నారు. అనంతరం 50 బైకుల మీద ర్యాలీ గా కాలనీలన్నీ తిరుగుతూ శ్రీ రామనామస్మరణంతో మారుమూగి పోయాయి. సాయంత్రం సీతారాములను పల్లకిలో ఊరేగింపు చేసినారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు తిరుపతి రెడ్డి, యుధిష్టర్ గుప్తా, శ్రీకాంత్ రెడ్డి, శశిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిర్ర శ్రీధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బొబ్బల శ్రీనివాస్ రెడ్డి, సోమిరెడ్డి, మోతె రఘు తిరుపతి రెడ్డి, బాల నరసింహా గౌడ్ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.









# గవర్నమెంట్ వెస్లీ హై స్కూల్ కు మరమ్మత్తులు

**జయభేరి, ఉప్పల్ :**

గవర్నమెంట్ వెస్లీ హై స్కూల్ కు మరమ్మత్తులు చేయించిన దాచేపల్లి ధనలక్ష్మి (DDL) చారిటబుల్ చైర్మన్ శరత్ బాబు. నాచారం డివిజన్ గవర్నమెంట్ వెస్లీ హై స్కూల్లో మరమ్మత్తులు చేయించిన దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు సుమారు 6 లక్షల వ్యయంతో స్కూలు మరమ్మత్తులు పనులు చేయించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. స్కూలు సందర్శించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి దాచేపల్లి ధనలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబుని అభినందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మునుముందు మరెన్నో చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడల మల్లికార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు ముత్యంరెడ్డి, మల్లేష్ యాదవ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# రొంపేడు లో రామ భక్తిని చాటుకున్న గ్రామస్థులు



**జయభేరి, ఇల్లందు :**

అయోధ్య లో శ్రీ రామ ప్రాణ ప్రతిష్ట జరిగిన సందర్భంగా రొంపేడు గుడిసెంటర్ లో శ్రీ లక్ష్మి నరసింహ స్వామి గుడి దగ్గర మహిళలు దీపాలు వెలిగించి రామ భక్తిని చాటుకున్నారు. అనంతరం యువకులు మహిళలు అందరూ కలిసి ర్యాలీ గా బయలుదేరి రామ భజన చేస్తూ విధులలో తిరిగారు. ఈ కార్యక్రమం లో ఆలయ పూజారి అమృతం సత్యనారాయణ, గ్రామ పెద్దలు, మహిళలు యువకులు పాల్గొన్నారు.



**St. జోసెఫ్'స్ స్కూల్ లో CISCE కౌన్సిల్ ఫర్ ద ఇండియన్ స్కూల్ సర్టిఫికేట్ ఎగ్జామినేషన్స్ హాబ్సి గూడ లో జరిగిన సమావేశంలో కర్ణాటక ఉప ముఖ్యమంత్రి DK శివ కుమార్ తో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ చేతన హరీశ్, స్కూల్ యాజమాన్యం, అధికారులు తదితరులు పాల్గొన్నారు.**

**జయభేరి, ఉప్పల్**

# విద్యార్థిని అనుమానాస్పద మృతి



**జయభేరి, నల్గొండ :**


కొండమల్లెపల్లి మండల కేంద్రంలో గురుకుల (tswrs)పాఠశాలలో దాసరి భార్గవి 14 అనే 9వ తరగతి విద్యార్థిని అనుమానాస్పద మృతి. ప్రార్థన చేస్తున్న సమయంలో ఫిట్స్ రావడంతో హాస్పిటల్ తరలించగా మృతి చెందింది అంటున్న పాటశాల ప్రిన్సిపాల్. తమ బాలికకు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేవు అంటున్న బంధువులు కుటుంబీకులు.



# అందుబాటులోకి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

**జయభేరి, ఉప్పల్ :**

ఐదు డివిజన్లల ప్రజలకు అందుబాటులోకి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంని ప్రారంభించిన ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాగిడి లక్ష్మారెడ్డి. ఉప్పల్ నియోజకవర్గం లోని ఉప్పల్ సర్కిల్ ఐదు డివిషన్లు రామాంతపూర్, హబ్సిగుడా, ఉప్పల్, చిలుకానగర్, నాచారం పరిధిలోని ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి, వారి సమస్యలను పరిష్కరించేందుకు, అవసరమైన కార్యక్రమాలు రూపొందించేందుకు ప్రణాళిక సిద్ధం చేసినట్టు ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి. ఉప్పల్ సర్కిల్ పరిధి లొని ఐదు డివిషన్ల పరిధిలోని ప్రజల సమస్యల పరిస్కారం కోసం ప్రజలకు అందుబాటులో ఉండేవిధముగా ఈ కార్యాలయాన్ని ప్రారంభించామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో రామంతపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు , చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజేన్ శేకర్, డివిజన్ ప్రెసిడెంట్లు, ముఖ్యానాయకులు, మహిళ నాయకురాలు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# ఘనంగా బైరి నవీన్ గౌడ్ జన్మదిన వేడుకలు

- **జన్మదిన వేడుకల్లో పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే**

**జయభేరి, కాప్రా :**

కాప్రా డివిజన్ యువ నాయకుడు, BLR చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కాప్రా డివిజన్ సాయిరాం నగర్ బస్తీ దవాఖాన వద్ద ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ బైరి నవీన్ గౌడ్ యువసేన సభ్యులు ,BLR TEAM, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# కార్మికుల రాష్ట్ర మహాసభల ప్రచార పోస్టర్లు ఆవిష్కరణ

- **షేక్ యాకుబ్ షావలి**
- **ఐఎఫ్ టియూ జిల్లా కార్యదర్శి**


**జయభేరి, ఇల్లందు :**

జనవరి 28న వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్ టియూ ప్రధమ మహాసభల సందర్భంగా జరిగే కార్మిక ప్రదర్శన బహిరంగ సభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి, కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం సుభాష్ నగర్ గ్రామపంచాయతీ ఆవరణలో రాష్ట్ర ప్రచార మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది మొత్తాన్ని పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 50ను రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మిక వర్గానికి భీమా అమలు చేయాలి. అదేవిధంగా రాష్ట్రంలో ప్రమాదం, అనారోగ్యం వల్ల వందల మంది చనిపోయిన గ్రామపంచాయతీ వర్కర్లకు నేటికీ భీమా అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. సహజ మరణానికి ఐదు



లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు గ్రామ పంచాయతీ వర్కర్స్ గత పది సంవత్సరాలుగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతు సతమతమవుతున్నరని అన్నారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం 34 రోజులు కార్మికులు సమ్మె చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదు. సమ్మె విచ్చిన్నానికి కుట్రలు చేసిన ఎంతో నిబ్బరంగా ఓర్పుతో కార్మిక వర్గం పోరాడిందన్నారు. అదే స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలన్నారు. 34 రోజులు సమ్మె చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే,గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తాం కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. గ్రామపంచాయతీ కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలన్నారు మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పాయం వెంకన్న, గోపి ,శ్రీకాంత్ పెద్దులు, చిట్టి బాబు ముత్తమ్మ శ్రీదేవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.



# సీతారాములకు ప్రత్యేక పూజలు.. అభిషేకాలు

**జయభేరి, ఉప్పల్ :**

శ్రీ అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్ట ప్రారంభోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని హబ్సిగూడ రామాలయం, NGRI దగ్గర గల అభయాంజనేయ స్వామి దేవాలయం, చిలుకానగర్ గుట్ట వద్ద భక్తుజనుల మధ్య శ్రీ రాముల వారి ఆలయమునకు సందర్శించి.. శ్రీ సీతారాముల వారిని దర్శించి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేసిన అంతరం అయోధ్య కర సేవకుల 500 సంవత్సరాల నిరీక్షణ ఎందరో ఎన్నో కుటుంబాల త్యాగం కర సేవకుల ప్రాణ త్యాగాలకు దక్కిన గౌరవం నేడు భారతదేశపు ఆత్మాభిమానం ఒట్టిపడేలా అయోధ్య శ్రీ రామ మందిరం రాముని ప్రాణప్రతిష్ట అయినా అద్భుత ఘట్టమైన కార్యక్రమమును, కార్యకర్తలచే, కర సేవకులతో కలిసి పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు, డివిజన్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

jayabheridaily.com
ప్రభాత
జయభేరి



## శ్రీ సీతారాములకు పట్టు వస్త్రాలు.. పూలు పండ్లు

**జయభేరి, నల్గొండ :**

దేవరకొండ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్య సంఘం ఆధ్వర్యంలో అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమాన్ని ఎల్ ఈడి స్క్రీన్ పందిరి శ్రీనివాస్, శ్రీదేవి భజన కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ఆర్యవైశ్య సంఘం మహిళలు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు భారీ ఎత్తున అక్కడికి చేరుకొని అయోధ్యలోని శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని తిలకించారు. అనంతరం వాసవి క్లబ్, వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులతో ఏర్పాటుచేసిన శ్రీరాముని వేషధారణలో పాల్గొన్న చిన్నారులకు బహుమతులు అందజేశారు. మహా ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వాసవి మహిళల కోలాటాలతో మరియు భాజా భజంత్రీలతో కోలహంగా భారీ ర్యాలీ గా కోదండ రామాలయం కు చేరుకొని శ్రీరాములవారికి సీతమ్మవారికి పట్టు వస్త్రాలు పూలు పండ్లు కోదండ రామాలయ కమిటీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం కార్యదర్శి గుద్దేటి జంగయ్య, కోశాధికారి కొత్త సుబ్బారావు, రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ప్రచార కమిటీ చైర్మన్ రాచమల్ల వెంకటేశ్వర్లు, వాసవి కళ్యాణ మండపం అధ్యక్షులు చీదెళ్ల వెంకటేశ్వర్లు, పట్టణ ఆర్యవైశ్య ఉపాధ్యక్షులు ఉప్పల శ్రీనివాసులు, సాంస్కృత కార్యదర్శి నీలా సంజీవ కుమార్, షీలా వెంకయ్య, వాసవి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు నీలా బిక్షమయ్య, అతుకూరి ఆంజనేయులు, సముద్రాల వేణు సత్యం, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు తొనుకునూరి విజయ, కార్యదర్శి మంచి కంటి పద్మ, కోశాధికారి కుంచకూరి శిరీష, చిదెళ్ల శ్రీదేవి, దాచేపల్లి కల్పన, నీలా శ్వేత, సముద్రాల సత్య శ్రీవాణి, గుమ్మడవెల్లి మహాలక్ష్మి, శిల చంద్రకళ, దొడ్డి శారద, ఉప్పల శ్రీలత, కాసుల శారద, గోవిందు పద్మ, బెల్లిదే మాధవి, గోవింద శైలజ తదితరులు పాల్గొన్నారు.

## సీతారాములకు ప్రత్యేక పూజలు



**జయభేరి, మేడ్చల్ :**

అయోధ్య రామాలయంలో బాల రాముడు విగ్రహ ప్రతిష్టాపన పురస్కరించుకొని మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని వినాయక్ నగర్ రోడ్ నెంబర్ వన్ ఎల్లమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన కాలనీవాసులు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భారీ ఎత్తున పాల్గొన్న భక్తులు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు సుదర్శన్ రెడ్డి, ప్రతాప్, రాజేష్, కొండల్ రెడ్డి, శైలేందర్, పానుగంటి మహేష్, రంజిత్ రెడ్డి, మల్లేశం, రాజు, సందీప్ రెడ్డి, సాంబమూర్తి, బర్మ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, రామచందర్, రాజేష్ పండిత్, కాలనీ యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మగూడ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



**మేడ్చల్ :**

అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం హిందువుల 500 సంవత్సరాల చిరకాల స్వప్నం అని గుండ్లపోచంపల్లి చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం అయోధ్యలో శ్రీరామ మందిర ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ మైసమ్మగూడలో గ్రామ ప్రజలతో కలిసి హనుమాన్ దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి నాయకులు నర్సింగ్, రాజు, వెంకటేష్, మల్లేష్, నాగరాజు, నందు, హరీష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానను సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీపీ హారిక మురళి గౌడ్



**జయభేరి, జనవరి 22:**

పల్లె దవఖానను ప్రజలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ హారిక మురళి గౌడ్ అన్నారు. సోమవారం మూడ్ చింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామంలో నిర్మించిన నూతన పల్లె దవాఖాన భవనాన్ని ఎంపీపీ హారిక మురళి గౌడ్, సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి తో కలిసి ప్రభిచారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో పల్లె దవాఖాన ఏర్పాటు తో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని అన్నారు. ఈ పల్లె దవాఖానను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు చారి, ఉపసర్పంచ్ బుద్ధి శ్రీనివాస్, వార్డు సభ్యులు, డాక్టర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టెట్ నుండి టీచర్లకు మినహాయింపు ఇవ్వాలి

- ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి
- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.హరిలాల్ నాయక్




**జయభేరి, టేకులపల్లి :**

రాష్ట్రంలోని టీచర్లకు పదోన్నతులలో టెట్ తప్పనిసరి చేస్తే ఉద్యమిస్తామని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ అన్నారు. సోమవారం జడ్పీహెచ్ఎస్ సులానగర్ లో ప్రధానోపాధ్యాయులు జి.దేవదాస్, ఏహెచ్ఎస్ కోయగూడెంలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు బి.బాలరాజు, టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, జెడ్పిహెచ్ఎస్ ముత్యాలంపాడులో ప్రధానోపాధ్యాయులు డి.రామ్ చందర్ సింగ్ చేతుల మీదుగా జరిగిన, ఫిబ్రవరి 11, 12వ తేదీలలో ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, విశిష్ట అతిథులుగా రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, అతిథులుగా ప్రొఫెసర్ జగన్మోహన్ సింగ్, ప్రొఫెసర్ జి.హరగోపాల్, బుర్రా వెంకటేశం, ఏ.శ్రీదేవసేన, వక్తలుగా బుర్రా రమేష్, ఏ.నరసింహారెడ్డి, ప్రొఫెసర్ సి.కాశీం, ప్రొఫెసర్ కోదండరాం, ఎన్.వేణుగోపాల్, చందనా చక్రవర్తి, పి.ప్రసాద్ హాజరవుతున్నారని అన్నారు.రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని తీసుకురావాలని,అసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గత పాలకులు ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహించారని, కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే 22 వేల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని,పెండింగ్లో ఉన్న మూడు డిఏ లను వెంటనే విడుదల చేయాలని,ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై దృష్టి పెట్టి వెంటనే నిర్వహించాలని,జీవో 317 లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్పౌజ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,గిరిజన సంక్షేమ శాఖ, కేజీబీవీ లలో పనిచేస్తున్న సిఆర్టిలను రెగ్యులర్ చేసి ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని, గిరిజన సంక్షేమ శాఖ కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలలో జిల్లా కౌన్సిలర్ ఈ.ముత్తయ్య,మండల కార్యదర్శులు బి.శ్రీనివాస్, ఎం.శారద, కార్యకర్తలు, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి ప్రశాంతి, కృష్ణ, సరోజ, కిషోర్, హైమావతి, లక్ష్మణ్, బాలు, శ్రీనివాస్, సునీత, శ్రీనివాసరావు, సామ్య వీరన్న, పాపారావు, జానకి, శ్రీదేవి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# శ్రీరామ నామస్మరణతో మార్మోగిన ఆలయాలు

- గుండ్లపోచంపల్లి ప్రత్యేక పూజలు
- అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు



**జయభేరి, మేడ్చల్ :**

అయోధ్యలో సోమవారం బాల రాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ హనుమాన్ దేవాలయంలో అభిషేకాలు, హోమం తదితర ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని మామిడి తోరణాలు, వివిధ రకాల పూలతో అందంగా తీర్చిదిద్దారు. పూజ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డిలు సతీసమేతంగా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఎల్ఈడి స్క్రీన్ పై అయోధ్యలో జరిగిన బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా ప్రజలు తిలకించారు. ఈ సందర్భంగా ముత్తంగి నర్సింగ్ రావు భజన మండలి శ్రీరాముని బనాయింగే మందిర్ పాటతో భక్తులు నృత్యాలు చేశారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ళ విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరాముడు దేశప్రజలకు ఆదర్శ ప్రాయుడని హిందువులు 500 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న స్వప్నం నేటితో పూర్తి కావడం శుభపరిణామం అన్నారు. రామరాజ్య స్థాపనే దేశానికి శాంతి సందేశమని తండ్రికి తగిన కుమారుడిగా, ప్రజారాంజక పాలన అందించిన పాలకుడిగా, నడవడికలో సోదరుడికి అన్నగా, భాద్యతలో భార్యకు భర్తగా ప్రతి అంశంలో శ్రీరాముని జీవితం అందరికి ఆదర్శమని విక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. అయోధ్యలో శ్రీరాముని మందిర నిర్మాణం కోసం 500 సంవత్సరాల నుండి సుమారు 5 లక్షల 50 వేలకు పైగా కరసేకకులు ప్రాణత్యాగం చేయడం జరిగిందన్నారు. నేడు సమర్థవంతంగా భారతదేశానికి పాలన అందిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ సారథ్యంలో అయోధ్య రాముడి మందిరం నిర్మాణం జరగడం గొప్ప విషయం అన్నారు. ఈ శుభ సందర్భాన్ని ప్రపంచంలోని 103 దేశాల్లో అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట వేడుకలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మీ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ అమరం సరస్వతి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, భేరి ఈశ్వర్, మాజీ ఎంపిటిసిలు ఉషిగారి శ్రీనివాస్, గడిలా విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు భేరి బాలరాజు, దొడ్ల మల్లికార్జున్, అమరం హేమంత్ రెడ్డి, సముద్రాల హంసా రాణి, నాయకులు కృష్ణ గౌడ్, కృష్ణ రెడ్డి, రవీందర్ గౌడ్, సురేందర్, కిషన్, అశోక్, సంజీవ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# బాల రామప్రాణ ప్రతిష్ట సందర్భంగా వేడుకలు

**జయభేరి, జనవరి 22:**

జై శ్రీరామ్ నినాదంతో అటు దేశం. ఇటు ఊరు వాడ మారుమ్రోగింది. ఎక్కడ చూసినా రామ నామంతో పులకించిపోయింది. అయోధ్యలో బాల రామ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మేడ్చల్ జిల్లా ఉమ్మడి శామిర్ పేట్ మండలం లో హనుమాన్ దేవాలయం లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఎల్ ఈడి స్క్రీన్ పై బాల రామ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని లైవ్ ద్వారా వీక్షించి పులకించిపోయారు. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. అదేవిధంగా మహిళలు బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు. బాల రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జై శ్రీరామ్ నినాదాలతో మారు మారుమ్రోగింది.







## ఆధార్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- సీనియర్ సూపరింటెండెంట్ సుబ్రమణ్యన్

**జయభేరి, జనవరి 22:**

మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ లోని తపాలా కార్యాలయంలో ఆధార్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ డివిజన్ తపాలా కార్యాలయ సీనియర్ సూపరింటెండెంట్ శ్రీ సుబ్రమణ్యన్ హాజరయ్యారు. గ్రామాల్లో తపాలా సేవల గురించి సీనియర్ సూపరింటెండెంట్ వివరించారు. షామిర్ పేట సమీప గ్రామాల ప్రజలు ఈ ఆధార్ అప్ డేట్ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 25 వరకు ఈ మేళా కొనసాగుతుంది ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాదేశ్ కుమార్, పోస్టల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పై అవగాహన ఉండాలి



**జయభేరి, టేకులపల్లి :**

వై.ఆర్.జి. కౌర్ లింక్ వర్కర్. స్కీం. వారి ఆధ్వర్యంలో బేతంపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సెక్రెటరీ. డి మీనా కుమారి. గ్రామ సర్పంచ్ వై.బాబు సమక్షంలో గ్రామ ప్రజలకు హెచ్ఐవి, ఎయిడ్స్, సుఖ వ్యాధులు, క్షయ వ్యాధుల పట్ల అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లింక్ వర్కర్. బి. వరలక్ష్మి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పట్ల అవగాహన కలిగి ఉండాలని హెచ్ఐవి వైరస్ మానవ శరీరంలో నాలుగు మార్గాల ద్వారా ప్రవేశిస్తుందని వివరించడం జరిగింది. 1) అసురక్షితమైన లైంగిక సంబంధాలు, 2) కలుషితమైన సూదులు శిరంజిల వలన, 3) హెచ్ఐవి ఉన్న గర్భిణీ స్త్రీల నుండి ప్రసవించిన బిడ్డల వలన, 4) కలుషితమైన రక్తము మార్పిడి చేయడం వలన. కావున హెచ్ఐవి పరీక్షలు చేయించుకొని ఎస్ టి వి టెస్టింగ్ ప్రాముఖ్యతను తెలపడం సుఖవ్యాధులు క్షయ, వ్యాధులు ఏ విధంగా వస్తాయో ఏ విధంగా రావు వాటి లక్షణాలు వివరించడం జరిగింది. ఈ మేరకు పంచాయతీ కార్యదర్శి మీనా కుమారి మాట్లాడుతూ అన్ని వ్యాధుల పట్ల గ్రామస్తులకు అవగాహన ఉండాలని తెలియపరిచారు. హెచ్ఐవి ఉన్నవారికి ఉచితంగా. ఏ ఆర్ టి మందులు వాడుతూ వారి జీవనం కొనసాగించవచ్చు అని పాటించాల్సిన జాగ్రత్తలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై బాబు, డి.మీనా కుమారి, స్వరూప, నాగమణి, వార్డ్ మెంబర్లు, హై స్కూల్ ఉపాధ్యాయులు, గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## కోదండ రామాలయం మొక్కలు నాటుట



**జయభేరి, టేకులపల్లి :**

బాల రాముడి విగ్రహం ప్రతిష్ట పర్వదినాన కోదండ రామాలయంలో మొక్కలు నాటిన ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టేకులపల్లి సీఐ ఇంద్రసేన రెడ్డి, అనంతరం అన్నదానం ప్రారంభించిన టేకులపల్లి సీఐ ఇంద్రసేన రెడ్డి.భూక్య సర్దార్ నాయక్ వారి యొక్క నాన్న అయినా భూక్యఇందులాల్ నాయక్ జ్ఞాపకార్థంగా ఐదు మొక్కలను గుడి యొక్క పురాంగణంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట పర్వదినాన మొక్కలు నాడడం ఎంతో సంతోషకరంగా ఉందని భూక్య సర్దార్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చినవారు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, టేకులపల్లి సీఐ ఇంద్రసేనారెడ్డి, ఇల్లందు ఎఫ్ఆర్ఓ, గోలియా తండా సర్పంచ్ నిరోషా మంగలాల్ నాయక్, టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత, బోడ పుణ్య నాయక్, చిక్కా వెంకటేశ్వర్లు, టేకులపల్లి మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, నోములు భానుచందర్, వెంకటాచారి,మూడు సంజయ్, జాలరి అప్పారావు, రామాలయం పీఠం అయ్యప్ప మాల ధార సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మూడేళ్ల బాలుడు మృతి




**జయభేరి, టేకులపల్లి :**

కారు కింద పడి మూడేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం మండలంలో చోటుచేసుకుంది. టేకులపల్లి ఎస్సై గన్ రెడ్డి రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కోయగూడెం గ్రామ పంచాయతీలోని భావోజితండకు చెందిన అజ్మీర విక్రమ్ మాధవి దంపతుల కుమారుడు అజ్మీర సిద్ధార్థ్ (3) తమ ఇంటి ఆవరణంలో ఆడుకుంటుండగా ఇంటి సమీపంలోనే ఉన్న కారు వెనుకకు తీస్తుండగా అక్కడే ఆడుకుంటుండగా బాలుడు కారు వెనుక భాగంలో పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ట్రెండింగ్‌లో అనన్య పాండే బీటీఎస్ స్టిల్స్

బాలీవుడ్ బ్యూటీ అనన్యపాండే కాంపౌండ్ నుంచి వచ్చిన చిత్రం Kho Gaye Hum Kahan. డిసెంబర్ 26న నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రంలో అహనా పాత్రలో నటించింది అనన్యపాండే. స్ట్రీమింగ్ సందర్భంగా అనన్యపాండేకు సంబంధించిన బీటీఎస్ స్టిల్స్ కొన్ని నెట్టింట వైరల్ అవుతున్నాయి. బీటీఎస్ స్టిల్స్‌లో క్యూట్‌గా, హాట్‌గా, గ్లామరస్‌గా కనిపిస్తూ.. స్టన్నింగ్ లుక్‌తో అదరగొట్టేస్తుంది అనన్యపాండే. మరోవైపు ఇటీవలే ముంబై పోలీసులు ఏర్పాటు చేసిన ఉమంగ్ 2023 ఈవెంట్‌లో ఎరుపురంగు చీరలో హొయలు పోతూ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి. ఇప్పటికే అనన్యపాండే మూవీ ప్రమోషనల్ ఈవెంట్‌లో షార్ట్ డ్రెస్‌లో స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్న విజువల్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. సోషల్ మీడియా ప్రపంచంలో విహరించే ముగ్గురు స్నేహితుల మధ్య సాగే స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో సిద్ధాంత్ చతుర్వేది, ఆదర్శ్ గౌరవ్, అనన్య పాండే లీడ్ రోల్స్ లో నటించారు. డెబ్యూ డైరెక్టర్ అర్జున్ వరైన్ సింగ్ తెరకెక్కించిన ఈ చిత్రం ఇమాద్, అహానా, నీల్ మధ్య సాగే ప్రయాణం, రిలేషన్‌షిప్, భావోద్వేగాలతో సాగనుంది. ఈ మూవీని టైగర్ బేబి, రీమా కగ్టి, జోయా అఖ్తర్‌తో కలిసి ఎక్సెల్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ఫర్హాన్ అఖ్తర్ తెరకెక్కిస్తున్నారు. అనన్యపాండే ప్రస్తుతం హిందీలో రెండు ప్రాజెక్టులు చేస్తుండగా.. వీటిలో ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ దశలో.. మరొకటి చిత్రీకరణ దశలో ఉంది.



## హొయలొలికించిన తృప్తి డిమ్రీ

యానిమల్‌లో తన యాక్టింగ్ స్కిల్స్, స్టన్నింగ్ లుక్‌తో ప్రేక్షకుల మతి పోగొట్టిన బాలీవుడ్ లేటెస్ట్ సెన్సేషన్ తృప్తి డిమ్రీ ఇప్పుడు కోట్లాది ప్రేక్షకుల డ్రీమ్ గర్ల్‌లా మారిపోయింది. డిజైనర్ గౌరవ్ గుప్తా వైట్ పెర్ల్ లెహంగాలో మెరిసిన తృప్తి డిమ్రీ నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆన్ స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకునే తృప్తి ఆఫ్ స్క్రీన్‌లోనూ స్టైలిష్ ఫ్యాషన్ ఐకాన్‌గా మెరుస్తోంది. ఇటీవల గౌరవ్ గుప్తా బ్యూటిఫుల్ క్రియేషన్‌లో తృప్తి డిమ్రీ హొయలొలికించింది. ఫైన్ క్రిస్టల్స్, పెరల్స్‌తో కూడిన ఐవరీ లెహంగాలో ది బ్రైడ్ సైడ్ సీజన్ 2 కోసం తృప్తి క్లాసిక్ అవుట్‌ఫిట్‌లో మెరిసింది. డ్రస్‌కు తగిన మేకప్‌తోనూ తృప్తి ఆకట్టుకుంది.

## నీ పద్ధతేం నచ్చలే!

నీకు నచ్చింది ప్రపంచానికి నచ్చాల్సిన పనిలేదు. ప్రపంచానికి నచ్చింది నీకు నచ్చాలని రూల్ లేదు. ఈ సోషల్ మీడియా యుగంలో అందరూ గ్రహించాల్సిన విషయం ఇది. సామాన్యుల పోస్టులకే కౌంటర్లు తప్పడంలేదు. ఇక సెలబ్రిటీల పోస్టుల విషయంలో ఎలా ఉంటుందో ఊహించుకోండి. అందుకే అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి కూడా భయపడుతుంటారు కొందరు సెలబ్రిటీలు. ఇటీవల త్రిష ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొన్నది. మన్సూర్ అలీఖాన్ వివాదంతో సౌత్ ఇండస్ట్రీలో త్రిష ఓ చర్చనీయాంశంగా మారింది. ఇంకా ఆ వివాదం పూర్తిగా సద్దుమణగలేదనే చెప్పాలి. ఇంతలో మరో తలనొప్పిని తెచ్చిపెట్టుకుంది త్రిష. ఇటీవలే ఆమె 'యానిమల్' సినిమా చూసింది. ఆ సినిమా అమ్మడికి తెగ నచ్చేసినట్టుంది. ఆనందం ఆపుకోలేక 'యానిమల్' పోస్టర్‌ని తన ఇన్‌స్టాలో పోస్ట్ చేసి, 'కల్ట్ మూవీ' అంటూ రాసేసింది. అంతే.. ఇక ఆ సినిమా నచ్చని వాళ్లంతా త్రిషపై దండెత్తారు. 'ఆడవాళ్లు.. హక్కులూ.. ఆత్మాభిమానాలూ అంటూ మాట్లాడతావ్.. ఇలా స్త్రీలను అవమానించేలా తీసిన సినిమాలను మాత్రం పొగిడేస్తుంటావ్.. నీ పద్ధతి ఏం నచ్చ లేదు.' అంటూ విమర్శలు గుప్పించారు. దాంతో ఈ వ్యతిరేకతను తట్టుకోలేక తన ఇన్‌స్టా స్టోరీని తొలగించేసింది త్రిష.





## యష్ జోడీగా సాయిపల్లవి

దక్షిణాది ఇండస్ట్రీలో సాయిపల్లవి పంథా చాలా ప్రత్యేకం. కథాంశాల ఎంపికలో కొత్తదనంతో పాటు తన పాత్రల్లో వైవిధ్యానికి ప్రాధాన్యతనిస్తుంటుంది. ప్రస్తుతం ఈ భామ వరుసగా పాన్ ఇండియా చిత్రాలను అంగీకరిస్తున్నది. రణ్‌బీర్ కపూర్ హీరోగా నితీష్ తివారీ దర్శకత్వంలో రామాయణ ఇతివృత్తంతో తెరకెక్కనున్న చిత్రంలో సాయిపల్లవి సీత పాత్రను పోషించబోతున్నట్లు వార్తలొస్తున్నాయి. అలాగే నాగచైతన్య తొలి పాన్ ఇండియా చిత్రం 'తండేల్'లో కూడా ఆమే కథానాయికగా నటిస్తున్నది. ఈ నేపథ్యంలో సాయిపల్లవి మరో ప్రతిష్టాత్మక పాన్ ఇండియా చిత్రంలో హీరోయిన్‌గా ఎంపికైనట్లు తెలిసింది. 'కేజీఎఫ్' సిరీస్ వంటి భారీ విజయాల తర్వాత కన్నడ అగ్ర నటుడు యష్ నటించబోతున్న తదుపరి సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలేర్పడ్డాయి. ఈ సినిమా అప్‌డేట్ ఈ నెల 8న రానుంది.. జాతీయ అవార్డు గ్రహీత గీతూ మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తారని సమాచారం. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కబోతున్న ఈ సినిమాలో నాయికగా సాయిపల్లవిని ఎంపిక చేసినట్లు తెలిసింది.



## మనసులకు హత్తుకునే బబుల్‌గమ్

రాజీవ్ కనకాల, సుమ కనకాల దంపతుల కుమారుడు రోషన్ కనకాల హీరోగా పరిచయమవుతున్న సినిమా 'బబుల్‌గమ్'. మానస చౌదరి కథానాయిక. రవికాంత్ పేరేపు దర్శకుడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, మహేశ్వరి మూవీస్ కలిసి నిర్మిస్తున్న ఈ చిత్రం ఈ నెల 29న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని మూడవ గీతాన్ని మేకర్స్ విడుదల చేశారు. 'జానూ...' అంటూ సాగే ఈ పాటను అనంతశ్రీరామ్ రాయగా, శ్రీచరణ్ పాకాల స్వరాలందించారు. జావెద్ అలీ ఆలపించారు. లోతైన సాహిత్యంతో తయారైన ఈ పాట మనసుల్ని హత్తుకుంటుందని, విడుదలైన రెండు పాటలూ శ్రోతల్ని అలరించాయని, ఈ మూడో పాట కూడా అందరికీ నచ్చుతుందని మేకర్స్ నమ్మకం వెలిబుచ్చారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com